ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 14 అక్టోబరు , 2025 | పేజీలు : 06

## పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: విద్యార్థినిలు పట్టుదల, ఓర్పు, విశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని విజేత మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని లకు జీవన నైపుణ్యంతో అవగాహన సదస్సు నిర్వహిం చగా ఆయన పాల్గొని మాట్లాడారు. శారీరకంగా, మానసి కంగా ఆరోగ్యంగా ఉంటేనే మంచి ఆలోచనలు కలిగి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. కాలం ప్రాణం లాంటిదని కాలంతో పోటీపడి మన శక్తి యుక్తులను ఉపయోగించుకోవాలన్నారు. మంచి అలవా ట్లతో జీవన శైలిని మార్చుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, పర్యవసానంగా సమాజం వినాశానికి దారి చూపుతుందన్నారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో**

# ఒక రాజకీయ శకం ముగిసింది



### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శకం ముగిసిందని తెలం గాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నా రు. భారతదేశంలో నల్ల గొండలో గెలుపు అరుదైన గెలుపన్నారు. కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ధ్యానం కొనుగోలు విషయంలో ఇలా అన్నిట్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామన్నారు. ఎస్ ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ 2కు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజుల్లో జిఓ వస్తుందని చెప్పారు. ఎస్ఆర్ఎస్‌పి నీళ్ళ కోసం దామోదర్ రెడ్డి రక్తతర్పణం చేశారని గుర్తు చేశారు. దాని వలనే ఆ నీళ్ళు ఈ రోజు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు. తొందరలోనే గోదావరి జలాలు సూర్యాపేటకు తీసు కవస్తామన్నారు. సూర్యాపేటకు ఆరు లైన్ల రోడ్లను, రైల్వేస్టేషన్‌ను తీసుకవస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో భారతదేశంలో 29 రాష్ట్రా లలో ఎక్కువ వరి పంట మన తెలంగాణలోనే పం డుతుందని వివరించారు. ఈనెల 26న హుజూర్‌నగ ర్‌లో పెద్దఎత్తున నిరుద్యోగులకు మేళా నిర్వహించి ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, డిసిసి అధ్య క్షులు చెవిటి వెంకన్న యాదవ్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమే ష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఏఐసిసి జనరల్ సెక్ర టరీ చకిలం రాజేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మ న్ వంగవీటి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్‌రావు, ఓబిసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తండు శ్రీనివాస్ యా దవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్‌అలీ పాల్గొన్నారు.



## మద్దతు ధర కోసమే ధాన్యం కేంద్రాల ఏర్పాటు

### ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/నూతనకల్ : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిం చేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మిని స్టేడియంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండిం చిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,389, బి గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,369 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, తహ శీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సునీత, వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, నాగం సుధాకర్ రెడ్డి, బూసిగంపల జానయ్య, సాయిప్రసాద్, గుగులోతు కృష్ణనాయక్, పొల్సాయి నాగరాజు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



ప్రజాపక్షం/అర్వపల్లి : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులు కింద మంజూరైన రూ.50లక్షల వ్యయంతో ఎస్‌సి కమిటి హాల్, ఎంఎన్ఆర్ఈజిఎస్ రూ.40లక్షల కింద మంజూరైన సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, మండడి పూర్ణచంద్రారెడ్డి, జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, వెల్పుల రమేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిబంధనలతోనే లిక్కర్ షాపులకు దరఖాస్తు

### ఊరి బయటే వైన్ షాపులు..
### సిట్టింగ్ నడపొద్దు..బెల్ట్ షాపులకు మద్యం అమ్మొద్దు..సిండికేట్ ఉండొద్దు
### సాయంత్రం 4:00గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకే మద్యాన్ని విక్రయించాలి




ప్రజాపక్షం/నల్లగొండ : వైన్స్ షాపులకు ప్రభుత్వం దరఖాస్తు కోరడంతో కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఎమ్మెల్యే నిబంధనలు పాటించాలని షాపు తీసుకున్న తర్వాత తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కుదరదని ముందే హెచ్చ రిస్తూ మునుగోడు నియోజకవర్గ నాయకులు సోమవారం నల్లగొండలోని ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో మద్యానికి బానిసలై ఎంతో మంది, కుటుంబ యజమానులు పనిచేయక కుటుంబాన్ని పట్టించుకోక అనా రోగ్యం పాలై అర్ధాంతరంగా మరణిస్తూ ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయని భావించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యపాన ప్రియుల కుటుంబ సభ్యుల ఆవేదనతో నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా బెల్ట్ షాపులను నిషేధించడం సమయపాలన పాటించడం సిండికేట్లను నిరోధిం చడం వంటి సంఘటనలను అమలుపరుస్తున్న ఎమ్మెల్యేకు కొత్తగా ప్రభుత్వ నిబంధనలు తన నియోజకవర్గంలో పాటించవద్దంటూ లిక్కర్ వ్యాపారు లకు,అధికారులకు హెచ్చరిక చేశారని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూల్స్ మాత్రమే పాటించాలనే నిబంధన పెట్టారని వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలనీ, అదేవిధంగా మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలనీ,ఇతర మండలానికి చెందిన వాళ్ళు అనర్హులు అని తెలి పారు.వైన్ షాపులు ఊరి బయట మాత్రమే ఏర్పాటు చేయాలని ఇళ్ల మధ్యలో విరుద్ధం అనివైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దనీ ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దు అని లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదనీ రూల్స్ పెట్టారని తెలి పారు.మునుగోడు రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీ తో సంబంధం లేదనీ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం,బెల్టు షాప్‌ల నిర్మూలన,మహిళల సాధికా రతే మా ఉద్దేశం అన్నారు.సూపరిండెంట్ కు వినతిపత్రం అందించిన వారిలో మునుగోడు నియోజకవర్గ మాజీ జెడ్పిటిసి నారాబోయిన రవి, నాయకులు పల్లె వెంకన్న, కత్తి రవీందర్ రెడ్డి, పూల వెంకటయ్య,పెద్దిరెడ్డి సంజీవరెడ్డి,జూని యర్ రఘుపతి రెడ్డి ,సుధాకర్ రెడ్డి, ధోటి వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్ గౌడ్, సత్యం, తదితరులు ఉన్నారు.

## డిఎస్‌పి కార్యాలయాన్ని సందర్శించిన డిఐజి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మహబూబ్‌నగర్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ సోమవారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, డీఎస్పీ కె.రాజశే ఖర్‌రాజులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై వారి పనితీ రును పరిశీలించారు. ఇటీవల వాడపల్లి ఎస్ఐపై వచ్చిన ఆరోపణల నేప థ్యంలో ఆయన పర్యటన జరిగినట్లు సమాచారం. కార్యక్రమంలో సీఐలు పీఎన్‌డి.ప్రసాద్, నాగభూషణం, సోమనర్సయ్య, మాడ్గులపల్లి, వేములపల్లి ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు చదువులో ఒక భాగం

**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులకు క్రీడలు చదువులో ఒక భాగమేనాని, పట్టుదలతో క్రీడలలో జాతీయ స్థాయిలో రాణించాలని మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్ అన్నారు. ఈనెల 11న ఉమ్మడి నల్లజిల్లా స్థాయి అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.ఎం సాధిక్ బంగారు పతకం సాధించాడు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి అభినందన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంచార్జి హెచ్ఎం డి.మార్కండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీ కొట్టిన కారు ...వ్యక్తికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/కోదాడ:**రోడ్డు దాటుతున్న ద్విచక్రవాహన దారుడిని కారు వేగంగా ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన పట్టణ పరిధి శ్రీరంగాపురం శివారు జాతీయరహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కుర్రి నర్సయ్య పొలం వద్ద వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో జాతీయ రహదారి 65 నెంబర్ ఎక్స్‌ప్రెస్ హైవే 65 దాటుతుండగా విజవాడ నుండి హైద్రాబాద్ వైపు వెళ్లుతున్న కారు వేగంగా ఢీ కొట్టడంతో కుడి కాలు మోకాలు వరకు కట్ అయినది. గమనించిన స్థానికులు బాధితుడిని 108 వాహనంలో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన్నట్లు తెలిపారు.

## ప్రజా ఉద్యమాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాల్లో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని వెంకన్న, ఉన్నం వెంకటేశ్వరులు, సైదమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో రైతులకు నష్టం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వరి పంట నేలకుపడింది పత్తి తడిసి పోయింది. రైతులు దిగుబడిపై ఆందోళన చెందుతున్నారు.



# స్థానిక గౌడ్స్‌కే వైన్స్ షాపులు దక్కాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానికంగా ఉండే గౌడ కులస్థులకే ప్రభుత్వం రిజర్వ్ చేసి వైన్స్ షాపులు దక్కాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు గుండు శ్రీరాములుగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో ర్యాలి నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్థులకు రిజర్వ్ చేసినా ఇతర వర్గాలు బినామీల పేరుతో వైన్స్ షాపులను సొంతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అలా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా మిర్యాలగూడలో ఇతర కులాల వారు గౌడ కులస్థులకు వైన్స్ షాపులు దక్కకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అలాంటి కుట్రలు మానుకోని స్థానికంగా ఉండే గౌడ కులస్థులకు మాత్రమే వైన్స్ షాపులు దక్కాలన్నారు. కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కాకునూరి నారాయణగౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, చౌగాని వెంకన్నగౌడ్, బలరాంగౌడ్, పాండుగౌండ్, మహేష్‌గౌడ్, అంజయ్యగౌడ్, గునగంటి శ్రీనివాస్‌గౌడ్, నర్సింహాగౌడ్, మల్లేష్‌గౌడ్, బూర రమేష్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, కనగంటి నాగరాజుగౌడ్, అన్నెబోయిన తిరుపతయ్యగౌడ్, గుండు నరేందర్‌గౌడ్, సురకారపు ఉదయభాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిజి సీట్ల కేటాయింపులో అన్యాయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్, కోదాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ జటోతు దశరద్‌రాథోడ్‌లు ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌ను కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ నివాసానికి వారు వెళ్లి సన్మానించి పీజీ సీట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం విషయమై వినతిపత్రం సమర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కల్పించబడిన ఉమ్మడి హక్కుల ద్వారా ఎంబీబీఎస్ కోర్సులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి చేసే ఇప్పుడు వాళ్లను నాన్ లోకల్ అని పీజీ సీట్ల కేటాయించకపోవడం అన్యాయమన్నారు. గత పది సంవత్సరాల కాలంలో వేలాది మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ సీట్లు రాక నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయమై సీఎం, వైద్యారోగ్య శాఖ మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రవినాయక్, బీమ్లనాయక్, శ్రీనునాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి రిజర్వేషన్ రాకపోవడంతో రాజకీయంగా దూరం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : గడిచిన 25 సంవత్సరాలలో ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడంతో రాజకీయంగా మేము వెనకబడిపోయామని మాదారం గ్రామస్తులు తెలిపారు. బీబీనగర్ మండలం మాదారం గ్రామంలో గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించకపోవడంతో ఆది జాంబవ సంఘం గ్రామ దళిత కాలనీ వాసులు ఆ గ్రామంలో 25 సంవత్సరాల నుంచి స్థానిక సంస్థల రిజర్వేషన్లు సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా ప్రకటించిన 2025 స్థానిక సంస్థల రిజర్వేషన్లలో కనీసం ఏ ఒక్క వార్డు కూడా ఎస్సీ రిజర్వేషన్ రాలేదని లెక్కల ప్రకారం మాదారం గ్రామంలో 45 దళిత కుటుంబాలు సుమారుగా 250 మంది ఓటర్లు 600 జనాభా కలిగి ఉన్నాము అయినప్పటికీ రిజర్వేషన్‌లో మాకు చోటు కల్పించకపోవడం పట్ల మాకు తీవ్ర అనుమానాలు వ్యక్తమౌతున్నాయి కావున ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెలువర్తి బాలయ్య, మాదారం ఆది జాంబవ మహారాజుల సంఘం అధ్యక్షుడు సందెల ప్రవీణ్, వెలువర్తి ఎల్లయ్య, వెంకటేష్, సందెల భీమయ్య, ప్రవీణ్, మహేష్, కమలాకర్, భాస్కర్, శంకర్, మహేందర్, సామి, రాములు, సత్తయ్య, గణేష్, సత్తయ్య, రవీందర్, బాలయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు మార్ఫింగ్ పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ మార్ఫింగ్ పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ పార్లమెంటరీ, అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోకోఆర్డినేటర్స్ రామిడి శ్రవణ్ రెడ్డి,గుత్తి బాలశంకర్ ఎస్సై భాస్కర్ రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఇటీవలే ఓ యూట్యూబ్ ఛానల్లో బతుకమ్మ పాట పాడిన కొండా సురేఖ అనే శీర్షికతో మార్ఫింగ్ పోస్ట్ చేసిన ఆ వీడియోలో తెలంగాణ రాష్ట్ర గౌరవనీయ మహిళామంత్రులు కొండా సురేఖ ధనసరి సీతక్క ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని ఇలాంటి తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్య చర్యనీ ఇది కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడానికి, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడానికీ దారితీస్తుందినీ అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల కోఆర్డినేటర్ చేగూరి ప్రభాకర్ పోచంపల్లి 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బిజిలి కుమార్ లు ఉన్నారు.




## బిఎన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలను రప్పించిన మిర్యాలగూడ మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరాం సాగర్ రెండవ దశ కాల్వకు పెట్టాలని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి వస్కుల భరత్ అన్నారు. సోమవారం పట్టణంలోని సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాప సభలో సీఎం రేవంత్‌రెడ్డి శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు దామోదర్‌రెడ్డి పేరు పెడ్తామని ప్రకటించడం సరికాదన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిరణ్, మచ్చ సైదులు, శంకర్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బంద్ 18కి వాయిదా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 14న బంద్‌కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలు ఈనెల 18కి వాయిదా వేయడం జరిగిందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ సంఘాల జేఏసీగా ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తరహాలో బీసీల ఉద్యమం ఉండబోతుందని, ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు, రహదారులపై వంటావార్పు వంటి కార్యక్రమాలు నిర్వహించేలా జేఏసీ నిర్ణయం తీసుకుందని బీసీలందరు కూడా ఉమ్మడిగా కదం తొక్కాలన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జక్కా నాగేశ్వర్‌రావు, సురేష్ యాదవ్, పట్టేటి రమేష్, సతీష్, రాజారాం, పరమేష్, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి వర్గాలకు టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి అధిష్టానం అవకాశం కల్పించాలని టీటీడీపీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసినప్పటికీ కేంద్రం ప్రభుత్వం ఆమోదించకపోవడంతో రాష్ట్రంలో బీసీ వాదం బలపడిన పరిస్థితుల నేపథ్యంలో టీటీడీపీ బీసీల సానుకూలంగా ఉందని తెలియచేయడానికి టీటీడీపీ అధ్యక్షుడిగా బీసీ నాయకుడిని నియమించాలని ఆయన ఏపీ సీఎం, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని కోరారు. కష్టకాలంలో కూడా పార్టీలో ఉన్న బీసీ నాయకుడికి టీటీడీపీ అధ్యక్షుడిగా నియమిస్తే రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కర అంజిబాబుయాదవ్, నాయకులు జయరాజు, మురళీయాదవ్ పాల్గొన్నారు.



# విడి బి రోడ్డు నిర్మాణ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిగింజను కొనుగోలు చేస్తుంది. రైతులు ఐకేపీ సెంటర్‌లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని ధళారులకు అమ్మి మోసపోద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో బర్రె మృతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని డి.రేపాక గ్రామంలో అండెం నర్సిరెడ్డి తండ్రి రాంరెడ్డి బర్రె మేత కోసం వెళ్లి ప్రమాదావశత్తు విద్యుత్ ఘాతానికి గురి అయి మరణించింది. బర్రె విలువ సుమారు రూ.90 వేలు ఉంటుంది, బర్రెకు మూడు రోజుల దుడ్డె ఉన్నది కావున ప్రభుత్వం రైతుకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామంలోని రైతులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షానికి కూలిన ఇల్లు



**ప్రజాపక్షం /వలిగొండ :** వలిగొండ మండల పరిధిలో రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షం కారణంగా వలిగొండ గ్రామంలోని మల్లేపల్లిలో పల్లెర్ల సాలమ్మ w/o ఎల్లయ్య ఇల్లు కూలి పోయింది. ఇట్టి ఇంటిని పంచాయతీ కార్యదర్శితో జి.జలంధర్ రెడ్డి, ఎంపీడీఓ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకోనైనది. అదే విధంగా బీసీ కాలనీలో ఇండల్లోకి వరద నీరు వచ్చిన ప్రదేశంను పోయిన రైతులను కలిసి తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించ నైనది.

**ప్రజాపక్షం/వలిగొండ ః** వలిగొండ మండల కేంద్రం నుండి తొర్రూరు మీదుగా వీడీబీ రోడ్డు కన్స్ట్రక్షన్ నిర్మాణం చేపట్టిన జాతీయ రహదారి 930టి నిర్మాణంలో యాజమాన్యం నిబంధనలకు నీళ్లు వదిలి వారి ఇష్టం ప్రకారం రోడ్డు నిర్మాణం చేయడంతో చిన్నపాటి వర్షం వచ్చిన గ్రామం నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంఘటన నిత్యం చోటు చేసుకుంటుంది. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో విడి బి రోడ్డు కన్స్ట్రక్షన్ రోడ్డు వేసి వర్షపు నీరు వెళ్లడానికి సరియైన డ్రైనేజీ నిర్మించకపోవడంతో సోమవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి ఊరులోని ఇండ్లలోకి వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తూ కనిపిస్తుంది. గతంలో గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్‌లకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన చర్యలు మాత్రం శూన్యం. రోడ్డు నిర్మాణంలో వర్షపు నీరు వెళ్లడానికి సరియైన డ్రైనేజీలు నిర్మించి ఉంటే వర్షపు నీరు ఇండ్లలోకి చేరేది కాదని, వర్షం నీరు రావడంతో పాములు ఇండ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు విడిబీ రోడ్డు కన్స్ట్రక్షన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వర్షపు నీరు వెళ్లడానికి అనువైన



ప్రాంతంలో నాణ్యతతో కూడిన డ్రైనేజీలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణంలో ఇష్టపూర్తిగా వ్యవహరించిన సంస్థ పై చర్యలు తీసుకోవాలి ఎల్లంకి మహేష్ వలిగొండ నుండి తొర్రూరు మీదుగా జాతీయ రహదారి 930టీ నిర్మాణంలో ఇష్టపూర్తిగా వ్యవహరించి నరసాపురం గ్రామాన్ని నీట ముంచిన విడివి రోడ్డు కన్స్ట్రక్షన్ పై ఉన్నతాధికారులు తక్షణమే చర్య తీసుకుని రోడ్డు నిర్మాణం సజావుగా సాగేలా చూడాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ డిమాండ్ చేశారు. నర్సాపురం గ్రామంలో డ్రైనేజీని నిర్మించకుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## తృణధాన్యాలతో ఆరోగ్యం

**ప్రజాపక్షం/హాలియా:** తృణధాన్యాలు నిత్యం ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యం మహాభాగ్యం అవుతుందని చలమారెడ్డిగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ అన్నారు. సోమవారం చలమారెడ్డి గూడెం ఉన్నత పాఠశాలలో పోషణ అభియాన్ మాత్సవాలలో ఆరోగ్యం పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రసాయనాల వాడకం అధికంగా ఉండడం వలన మనం తినే ఆహారం విషతుల్యం అవుతుందని చెప్పారు. అందువలన చిరుధాన్యాలు వాడకాన్ని నిత్యం ఆహారంలో చేర్చుకోవాలని ఆయన సూచించారు. దీంతోపాటు సీజన్లో వచ్చే ఫలాలను తినడం వలన మరింత ఆరోగ్యం పెరుగుతుందని ఆయన తెలిపారు. అందువలన విద్యార్థులు మనం తిని ఆహారంపై అవగాహన కల్పించుకొని జీవితానికి ఎటువంటి ఆహారం అవసరము తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణ ధాన్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సరిత, శ్రీదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాటాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఆహార సంస్థ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ యూనియన్ జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లో అనేక పోరాటాలు చేయడం జరిగిందని యూనియన్ తెలంగాణ ప్రాంత సీనియర్ ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు. భారత ఆహార సంస్థ లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బికెఎన్‌కె సంఘ్ ఉమ్మడి జిల్లా యూనియన్ తెలంగాణ ప్రాంత సీనియర్ ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి,సీనియర్ అదనపు కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని ఆసంస్థ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా మ గోపయ్య,జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలోని ఉద్యోగుల సంక్షేమం కోసం తమ యూనియన్ జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లో అనేక పోరాటాలు చేస్తూ జాతీయ స్థాయిలో నాలుగో సారి,తెలంగాణ రాష్ట్రం



లో మరోసారి భారీ మెజారిటీ తో గెలుపొందినట్లు తెలిపారు. తమ నూతన కార్యవర్గం కూడా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాంబాబు, అరుణ్,దివ్య, రూప,కిరణ్, మధు, అజయ్,గోపి,శ్రీధర్ , శ్రీశైలం పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలన

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలో ఉన్నటువంటి వరద ప్రాంతాలను సోమవారం తహశీల్దార్ నరేందర్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత నెలలో కురిసిన వర్షాలతో కొండమల్లేపల్లి నల్లకుంటలోకి వెళ్ళవలిసిన వరద నీరు అస్తవ్యస్తంగా మారి గౌరికుంట తండాలోకి ప్రవేశించడంతో సుమారు 10 కుటుంబాలు రాత్రి వేళలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముందస్తుగా గౌరికుంట తండా తిరిగి మళ్ళీ వరద ముంపుకు గురికాకుండా తహశీల్దార్ తగు చర్యలు తీసుకున్నారు. ఆయన వెంట ఇంచార్జీ ఎంపిడివో సుధీర్‌కుమార్, ఎంఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, కొండమల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, గౌరికుంట తండా పంచాయతీ కార్యదర్శి గిరిజ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.





## శ్రీరాంసాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** శ్రీరాంసాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీరామ్‌సాగర్ కాలువ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణానికి ఆర్‌డిఆర్ పేరు పెడుతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం అభ్యంతరకరమన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేసిన ఫలితంగానే రెండవ దశ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడియం కుమార్, శిగ వెంకన్న, దేవరకొండ వెంకన్న, కొమ్ము విజయ్ కుమార్, నిమ్మలకోటి అబుల్, అరిగె నరేందర్ పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో సోమవారం గర్భిణి స్త్రీలు, బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు పోషకాహార పదార్థాలైన చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, మాంసం, ఆకు కూరలు గర్భిణిలు, బాలింతలు తీసుకోవాలని సూచించారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు పట్టించకూడదని తెలిపారు. అనంతరం గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిటి నిలిమ, ఎంపిడివో చంధీరాణి, సిడిపివో జ్యోత్స్న, సూపర్‌వైజర్లు యాక్‌పాషాబేగం, షమిమా బేగం, అంగన్‌వాడీ టీచర్లు వాణి, సుష్మ, గంగా భవాని, ఏఎన్ఎం స్వర్ణలత, ఆయాలు, గర్భణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పోషకాహార మాసంలో భాగంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సోమవారం మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ రైతు వేదికలో పోషకాహారంపై అంగన్‌వాడీ సిడిపివో ఖతిజ అవగాహన కల్పించారు. గర్భిణి స్త్రీలకు అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం సిడిపివో మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు స్థానిక ఆహార పదార్థాలైన చిరుధాన్యాల వినియోగంతో పాటు ఆకు కూరలు, గుడ్లు, పాలు, మాంసం గర్భిణిలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు వెల్ బేబి షోను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, మెడికల్ ఆఫీసర్ డా. ఉషారాణి, ఏపిఎం యాదయ్య, సూపర్‌వైజర్లు మంజుల, అబ్బనబోయిన వరలక్ష్మి, సువర్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, అంగన్‌వాడీ టీచర్లు శోభ, జ్యోతి, మాణిక్యమ్మ, వెంకటమ్మ, విజయ, అంజలి, మంజుల, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఆర్‌తో ప్రాణాలను రక్షించొచ్చు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ప్రక్రియతో ప్రాణాలను రక్షించవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో పిహెచ్‌సి అర్వపల్లి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి సిపిఆర్ ప్రక్రియ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ గోపి మాట్లాడుతూ ప్రతి పౌరుడు సిపిఆర్ చేసే విధానాన్ని నేర్చుకొని, ఆపద సమయంలో దాన్ని ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ హరి స్వరూప్, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, ఆర్‌ఐలు జలేందర్ రావు, వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం/డిండి;** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతినాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్‌ను గెలిపిస్తాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌ఏ అభ్యర్థి నవీన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జీ ఖలిద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## నిండా ముంచిన అకాల వర్షం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల వ్యాప్తంగా రైతులు వేసిన పత్తి, వరి, జొన్న పంటలు పూర్తిస్థాయిలో నెలకొరిగడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంట కోసే సమయానికి భారీ వర్షాలకు రైతు పండించిన పంట పూర్తిస్థాయిలో నెలకొరిగి చేతుకు రాకుండా పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఒక వైపు నకిలి విత్తనాలు, మరోక వైపు ప్రకృతి వైపరిత్యాల మూలాన రైతు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పక్షాన ఉండి అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల వద్దకు అధికారులను పంపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## సర్వే నెంబర్ 1138లో ప్రభుత్వ భూములను ఆక్రమణను నివారించాలి

### జిల్లా కలెక్టర్, తహశీల్దార్‌లకు వినతి పత్రం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని చెరుకుపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని పడమటితండాలో సర్వే నెంబర్ 1138లో ప్రభుత్వ భూములను కొంత మంది ఆక్రమించుకుంటున్నారని వాటిని ఇండ్ల స్థలాలుగా అమ్ముకుంటున్నారని, ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జూన్ మాసంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సోమవారం డిండి మండల తహశీల్దార్ హనుమంత్ శ్రీనివాస్‌గౌడ్ పడమటితండాలో భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించినా, కబ్జా చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం భూమిలేని పేదలకు గతంలో భూపంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పట్టా లేకుండా ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించినా, కబ్జా చేసిన చర్యలు తీసుకుంటామని, గుట్టలను ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. వీలైనంత త్వరలో పడమటితండా ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులచే జాతీయ సేవా పథక కార్యక్రమం



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మహాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతు ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ సోమవారం నాగార్జునసాగర్ పరిసర ప్రాంతమైన పిల్లిగుంట్ల తండాలో జాతీయ సేవ పథక శిబిరాన్ని ఏర్పాటుచేశారు.ఆరు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు విద్యార్థుల చేత జాతీయ సేవా పథక కార్యక్రమాన్ని నిర్వహించి ఇందులో భాగంగా విద్యార్థుల చేత ఆయా పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని తీయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు సంఘసేవకు సమాయాత్త పరచేదే జాతీయ సేవా పథకమని సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించు కోవడం జాతీయ సేవా పథకంలో కనిపిస్తుందని సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచు కుంటారని సమాజంలో విద్యార్థి తన స్థానాన్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశమని అన్నారు.

## గాంధీజీ విద్యాసంస్థల నుండి గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ



**ప్రజాపక్షం/చండూరు:** గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలోగాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమాన్ని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు తో కలిసి ఘనంగా ప్రారంభించి మాట్లాడుతూ మొట్టమొదటగా గాంధీజీ విద్యాసంస్థల నుండి పది విగ్రహాలకు గాను15 వేల రూపాయలు అందించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ,దానికి గాంధీ సంస్థల నిర్వాహకులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో స్థానములో చోటు సాధించి, అదే స్ఫూర్తితో ఇది సెంటిమెంట్ గా భావించి గాంధీజీ లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి జి.వి.రావు,రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, ట్రస్మా చండూరు, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు గొట్టిపర్తి చంద్రశేఖర్,అశోక్ ,పల్లె శ్రీనివాస్ గౌడ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, సరికొండ వెంకన్న పాల్గొన్నారు.

## ఆగిన చెత్త బండి కూత..

### వార్డుల్లోకి రాని చెత్త బండ్లు
### ఇండ్లల్లో పేరుకు పోతున్న చెత్త...
### కార్యాలయానికే పరిమితమైన చెత్త వాహనాలు



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలోకి దసరా తరువాత అంటే 20 రోజులకు పైగా చెత్త బండ్లు రాక ఇండ్లలో చెత్త పేరుకొని పోతుందని వార్డులోని మహిళలు అంటున్నారు.నాగార్జున సాగర్ ను స్వచ్ఛ నాగార్జునసాగర్ గా తీర్చిదిద్దాలని అధికారులు చెబుతున్నప్పటికీ అందుకు విరుద్ధంగా చెత్త వాహనాలు వార్డుల్లో రాక పోయేసరికి అటు వార్డుల్లో, ఇటు ఇండ్లల్లో చెత్త పేరుకు పోతున్నాయని 20 రోజుల పైన చెత్త వాహనాలు రావడంలేదని నంది కొండ పురపాల క సంఘ కాలనీవాసులు అంటున్నారు. చెత్త వాహనాలు రాకపోవడంతో ఇండ్లలో చెత్త బుట్టలు నిండిపోతున్నాయి అవి ఎక్కడ వేయాలో తెలియక గత్యంతరం లేక విధి చివర సందులు, గొందులలో పారవేయడం జరుగుతుంది.కొన్ని చోట్ల రోడ్లపైనే చెత్త వేయడంతో వర్షాకాలం వర్షాలు అధికంగా కురుస్తూ ఉండటంతో ఆ వర్షానికి చెత్త నానిపోయి దుర్గంధం వెదజల్లుతూ ఉందని దానికి తోడు ఈగలు దోమలు అధికంగా వ్యాప్తి చెందుతూ ఉండటంతో అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని అంటున్నారు.

## బాణసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయానికి సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్‌పి కె నరసింహా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే క్రాకర్స్ విక్రయం జరుగాలన్నారు. అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం నిషేధం అన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బాణసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపవద్దని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను పెట్టినట్లైతే వారిపై ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ళ వెంకట చంద్ర పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐద్వా 14వ జాతీయ మహాసభలను మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జనవరి 25 వ తేదీ నుండి 28 వతేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో సుమారు 1000 మంది ప్రతినిధులు,ఆల్ ఇండియా పాట్రన్ బృందాకారత్ తోపాటు అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి,ఇందిరాల లక్ష్మీ ,పులిచింతల లక్ష్మీ ,ఇందిరాల ఆది లక్ష్మీ ,నర్సింగ్ లింగమ్మ పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు వడ్లు తడిసి వరద తాకిడికి కొట్టుకుపోవడం జరిగిందని వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారం భించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఐకెపి కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. సకాలంలో ఐకెపి కేంద్రాలు ప్రారంభించి ఉంటే నష్టపోయే వాళ్ళం కాదని రైతులు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊర ఎల్లయ్య,దేవి రెడ్డి అశోక్ రెడ్డి,మల్లారెడ్డి, పుల్లెంల శ్రీకర్, సర్వారం మాజీ సర్పంచ్ మన్యం బిక్షం,గవ్వ రవి,సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన తోట సత్తమ్మ ఇల్లు ఆదివారం కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో కారోబార్ శేఖర్ స్దానిక తహశీల్దార్‌కు సమాచారం అందించడంతో సోమవారం ఆర్ఐ ప్రభుదాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్నలు వర్షానికి కూలిన సత్తమ్మ ఇల్లును పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపుతామని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం

**ప్రజాపక్షం/యాదాద్రిః** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 ఆర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థలు కలెక్టర్ భాస్కరరావుతో కలసి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రామన్నపేటలో సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : నవంబర్ 7,8 తేదీల్లో రామన్నపేటలో జరిగే సీఐటీయు జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. తుర్కపల్లి మండల కేంద్రంలో తూటి వెంకటేశం అధ్యక్షతన జరిగిన సీఐటీయు మండల కమిటి సమావేశానికి హాజరైన మాట్లాడుతూ కార్మిక పోరాటల సారధి సీఐటీయు యాదాద్రిభువనగిరి జిల్లా మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో వేదిక కానున్నాయని, మహాసభసకు అన్నివర్గాల కార్మిక లోకం హాజరై జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నూతన ఆర్థిక విధానాలతో అనునిత్యం శ్రమను దోచుకుంటు దోపిడీకి గురిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటి సభ్యులు పోతరాజు జహంగీర్, సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, తలారి మాతయ్య, బర్ల కృష్ణ,వల్లపు కనకయ్య, గోల్యా నాయక్ పాల్గొన్నారు.




## విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీ చర్యలు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు




**ప్రజాపక్షం/యాదాద్రి** : రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు అమలు కాకపోతే ఎన్ హెచ్ఎఐ అధికారుల పై వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీబీ లక్ష్మీ నారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు పాల్గొన్నారు.

## వాహనాలు బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : వాహనాల ద్వారా స్వల్పకాలిక పనులు చేసే వారందరూ జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను వివిధ బ్యాంకులు 2 లక్షల రూపాయల వరకు వివిధ రకాల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నాయని, సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే బీమా వర్తిస్తుందని తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో స్వల్పకాలిక కార్మికుల సంఖ్య పెరిగిపోతున్నదని, ప్రత్యేకించి అమెజాన్, జొమాటో, ఫ్లిప్ కార్ట్ ,తదితర సంస్థలలో వాహనాల పై పనిచేసేవారు, డెలివరీ చేసేవారు అలాగే డ్రైవర్లు, కార్మికులు వీరందరూ ప్రమాదవశాత్తు మరణించినా లేదా అంగవైకల్యం పొందినా బీమా సౌకర్యాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. ఇందుకుగాను 20 రూపాయల ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని, మరణిస్తే రెండు లక్షల రూపాయలు, అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయల జీవిత బీమా అందుతుందన్నారు.ఈ విషయంపై జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇవే కాకుండా ఇంకా అనేక రకాల బీమా పథకాలు ఉన్నాయని ,బ్యాంకర్లు సైతం దీనికి పూర్తి సహకారం అందించాలని చెప్పారు .ఆయా మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే స్వల్పకాలిక కార్మికులందరికీ ప్రమాద బీమా వర్తింపజేసేందుకు శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. 20 రూపాయల ప్రీమియం తో పాటు, ఆధార్ ,మొబైల్ నెంబర్ వంటివి ఇవ్వాలని, 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారందరికీ బీమా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## పక్వానికి రాని వరిధాన్యం కోతలు జరపొద్దు




**ప్రజాపక్షం/యాదాద్రి** : హార్వెస్ట్ యంత్రాలతో వరి కోతల సమయంలో సరిగా పక్వానికి రాని వరి ధాన్యాన్ని కోతలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం పంటల వరికోత యంత్రాల యజమానులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్, రెవెన్యూ అదనపు వీరా రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అగ్రికల్చర్ ఆఫీసర్స్ చాలా బాగా పని చేశారని, అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో యూరియా కొరత ఉన్న మన జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించే ప్రతి ధాన్యం గింజ కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోకు కేంద్రాలు కూడా ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలో ఉన్న హార్వెస్టర్ మిషన్ యజమానులు తేమ ఎక్కువ ఉన్న ధాన్యం కోత చేయకూడదు అన్నారు. గ్రామంలో మండల వ్యవసాయ అధికారులు చెప్పిన సూచన మేరకు వరి కోత చేపట్టాలి అన్నారు. హార్వెస్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. వ్యవసాయ అధికారులు కూడా నిరంతరం రైతులతో కలిసి కోత కి సిద్ధమయిన వరి పంటను గుర్తించి హార్వెస్టింగ్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బాలికల కోసం చేసిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు** : బాలికల కోసం చేసిన పాలసీలు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బాల రక్ష భవన్ జిల్లా కో ఆర్డినేటర్ అనంతలక్ష్మి అన్నారు. ఆమే సోమవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో చేసుకున్న ఒప్పందం ప్రకారం 2012 నుండి అంతర్జాతీయ స్థాయిలో బాలికా దినోత్సవాన్ని జరుపుతున్నారని, బాలికలందరికీ విద్యా, వైద్య ఆరోగ్యం, రక్షణ కల్పించడంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడకుండా చర్యలు తీసుకోవడం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరక్ష్ భవన్ ప్రతినిధులు దశరథ, ప్రతిభ, ఆక్షన్ ఎయిడ్ ఎల్ఆర్పి ప్రతినిధులు కవిత, చంద్రకళ, శోభారాణి, మా ధవి లతోపాటుగా ఉపాధ్యాయురాల్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



**ప్రజాపక్షం/వలిగొండ** : గర్భవతులు బాలింతలు తప్పకుండా పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ రామన్నపేట ప్రాజెక్ట్ అధికారి వెంకటరమణ అన్నారు సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి 3వ కేంద్రంలో నిర్వహించిన పోషక మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు అదేవిధంగా కిశోర బాలికలు తల్లులకు పోషణ ఆహారం ఆరోగ్యం ఇంకా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి ఆమె అవగాహన కల్పించారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని ప్రతి ఒక్కరు తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సెక్టార్ సూపర్వైజర్ జి.ధనమ్మ, అంగన్వాడి టీచర్లు పంజాల పద్మావతి, రాపోలు సునీత, వసంత బొడిగె, బాలవిజయ, ఉపేంద్ర, సోమేశ్వరి, సబిత పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ** : మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లపు శీను కుమారుడు పల్లపు అటీవీజయ్ హయత్ నగర్ హాస్పిటల్లో బ్రెయిన్ సర్జరీ కావడం వలన చికిత్స పొందుతూ రెండు నెలలుగా హాస్పటల్లో చికిత్స పొందు తూ మరణించారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000 ఆర్దిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చిన్నారులకు ఎదుగుదలకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని సూపర్వైజర్ రాధిక అన్నారు. సోమవారం పోషణమాసం కార్యక్రమంలో భాగంగా వెంకటాద్రిపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోషణమాసం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు, కిశోర, గర్భిణీలు, బాలింతలు ప్రతినిత్యం పోషకాహారం తీసుకున్నట్లయితే రక్తహీనత నుంచి బయటపడవచ్చని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బి.సాగరయ్య, అంగన్ వాడి టీచర్లు కవిత, సునీత, శారద, యశోద, నసీమా, సుల్తానా, ఆయా సైదమ్మ, ఉపాధ్యాయులు దస్తగిరి, శైలజ, చిన్నారులు పాల్గొన్నారు.

## సూర్యదేవర ఆరోసాయికి సౌత్ ఇండియా క్రాంతి పురస్కార్ అవార్డు



**ప్రజాపక్షం/గణపురం:** ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరో సాయి కి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది. గణపురం మండల కేంద్ర వాస్తవ్యులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల ముద్దుల కుమారుడు సూర్యదేవర ఆరో సాయి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు. తనకు చిన్నతనం నుండే శ్లోకాలు, పద్యాలు, హనుమాన్ చాలీసా, గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా ఇట్టే వల్లే వేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు. ఇతనిక చిన్నతనం నుండే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం, శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు. సోమవారం రోజున పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లాద్యాల కృష్ణ, మేనేజ్మెంట్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని ఇలాంటి పిల్లలను ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఇలాంటి పిల్లల్ని ప్రోత్సహించడం వల్ల పేరెంట్స్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పేరెంట్స్ తీసుకునే శ్రద్ధ చాలా అద్భుతమని ఇలాగే ఇతర పేరెంట్స్ కూడా తమ తమ పిల్లల్ని భక్తి భావం పెంపొందే విధంగా క్రమశిక్షణ పెంపొందించే విధంగా లక్ష్య సాధన దిశగా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ కోరారు. అలాగే కార్యక్రమానికి మేనేజ్మెంట్ టీచర్స్ పేరెంట్స్ హాజరై అబ్బాయికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాణి హై స్కూల్పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాణి హై స్కూల్పై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ విద్యాసంస్థకు తొత్తుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా అధిక ఒత్తిడిని కల్పిస్తున్నారన్నారు. ఈ విషయం తెలిసి యాజమాన్యాన్ని ప్రశ్నించగా నా స్కూల్ నా ఇష్టమంటూ మీరు నన్నేం చేయలేరంటూ మాట్లాడుతున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థకు తొత్తుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల నా యకులు శ్రీధర్, హరి, సతీష్, యశ్వంత్, పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

### స్థానిక ఎమ్మెల్యేకుపలువురు నాయకుల వినతి

**ప్రజాపక్షం/చిట్యాల:** ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిలబడేందుకు వెసులుబాటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం కుమార స్వామి అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిరిపురం కుమార స్వామి ఆధ్వర్యంలో ముగ్గురు పిల్లలు ఉన్న పలువురు తల్లి దండ్రులతో కలిసి పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అర్హులుగా నిలబడేందుకు వెసులుబాటు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే జీఎస్ఆర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1995లో అప్పటి టిడిపి ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా జీవో ప్రవేశపెట్టారని,ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఆ జీవోను రద్దు చేసి అర్హులుగా ప్రకటించారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 16న జరిగే అసెంబ్లీ సమావేశంలో




ముగ్గురు పిల్లలు ఉన్నావారికి పంచాయతీ ఎన్నికల్లో అర్హులుగా జీవో వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకుడు సిరిపురం కుమారస్వామి ఆధ్వర్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నవారు కలిసి స్థానిక ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా నందనాయక్, కచ్చు శ్రీనివాస్, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, సంద గళ్ళ సంపత్, కచ్చు కొమురయ్య, బండి స్వామి, కర్రు ప్రతాపరెడ్డి, మడికె రవీందర్, దబ్బెట రవి, నాగుల శ్రీనివాస్, కొర్రి రాజు, బండి రాజు, మడికే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి కార్యక్రమం: కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## డిసిసి అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నేను ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగింది. 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకు లుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపా లపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్గా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో, బహిరంగ సభలో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి పై గుడ్డు టమాటా ల దాడి చేయించినప్పుడు అడ్డుకోవడం జరిగింది.

ఆ సంఘటన త ర్వాత నాపై 2రెండు తప్పుడు అక్రమ కేసులు బనాయించా రు.పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని, జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు.

## నిర్భయంగా ప్రజలు తమ సమస్యను చెప్పుకోవాలి: ఎస్పి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా చెప్పుకొని తమ సమస్యను పరిష్కరించుకొని పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు.



## డిసిసి జనగామ జిల్లా అధ్యక్ష బరిలో అన్నం బ్రహ్మారెడ్డి

**ప్రజాపక్షం/జఫర్గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన స్టేషన్ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి జిల్లా డిసిసిఅధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. జనగామ జిల్లా రాజకీయాలలో సుపరిచితుడైన బ్రహ్మారెడ్డి గతంలో జిల్లా రైతు సనమ్వయ సమితి సభ్యులుగా, స్టేషన్ఘనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్గా అనుభవం, గత పార్లమెంట్ ఎన్నికలలో కడియం కావ్య గెలుపులో కీలక పాత్ర పోషించారు. డిసిసి అధ్యక్షుని బరిలో పలువురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రజలలో ప్రగాఢమైన విశ్వాసం, కార్యకర్తలకు బలమైన మద్దతు నిరంతరం సేవా దృక్పథంలో అన్నం బ్రహ్మారెడ్డి పేరు ముందు వరుసలో నిలపనుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, యువతకు స్ఫూర్తిగా నిలిచేందుకు ప్రజలకు చేరువగా ఉంటూ లక్ష్యాలను సాధించేందుకు అన్నం బ్రహ్మారెడ్డి నాయకత్వం మరింత శక్తివంతం మారనుందని రాజకీయ విశ్లేషకులు కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పరిణామంలో జిల్లా రాజకీయాలలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉందని అంటున్నారు.

## ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని ఐకెపి సెంటర్, తమ్మడపల్లి ఐకెపి సెంటర్లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేను దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని, రాబోయే వేసంగి పంటకు నీరు అందేలా చూడాలని అభ్యర్థించగా స్పందించిన ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రైతులకు 24 కరెంట్ ఇవ్వాలని, సన్నవడ్ల బోనస్ వెంటనే ఇవ్వాలని, అలాగే దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఐకెపిసెంటర్లలో రైతులకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, తరుగు ఎక్కువగా తీయకూడదని, వడ్లు మెచ్యూర్గా ఉంటే ఒక్క రోజులోనే తరలించేలా చూడాలని అధికారులను సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి బాలిక సురక్షితంగా, సమాన అవకాశాలతో ఎదిగేలా సమాజం కలిసికట్టుగా పనిచేయాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రతి బాలిక సమాన అవకాశాలతో సురక్షితంగా ఎదిగేలా సమాజం కలిసికట్టుగా పనిచేయాలని మహిళా సాధికారత విభాగం ప్రతినిధులు పవిత్ర, ప్రిశిలా రాణి, యాక్సిస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మనోజ్కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా మండలంలోని ఖిలాషాపురం గ్రామశివారులో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో చైల్డ్ హెల్ప్లైన్ 1098 ఉమెన్ హబ్, స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యాలయంలో చదివే విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా బాలికల విద్యను సమాజం ప్రోత్సహించడం, ఆరోగ్యం, భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై హింస నివారణ వంటి అంశాలపై సవివరంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలిక విద్యను ప్రోత్సహించడానికి సమాజం ఎపుడు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్లైన్ వర్కర్ ప్రశాంత్, కేజీబీవీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ హేమలత, సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష పదవి కోసం ఉడుత రవి యాదవ్ దరఖాస్తు

**ప్రజాపక్షం/జనగామ :** బిసిలు అందులోనూ గొల్లకురుమ, యాదవ్లు ఎక్కువగా ఉండే జనగామ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించాలని ఉడుత రవి యాదవ్ ఏఐసిసి అబ్జర్వర్ శ్రీదేవానష్ పట్నాయక్ను కోరారు. సోమవారం జనగామ జిల్లా స్థాయి సమావేశం శామీర్పేటలోని ఉషోదయ పంక్షన్హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్థాయిల్లో ఉన్న నాయకులు అధ్యక్ష పదవి కోసం ధరఖాస్తు చేశారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తనకు జనరల్ కేటగిరిలోనైనా, సామాజికంగా బిసి రిజర్వేన్లకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తున్నందున ఆ కోవాలోనైనా జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని కోరారు.